క్లుప్తంగా

5న ఓటరు జాబితా విడుదల


మాట్లాడుతున్న ఆర్డీఓ రమేష్‌రెడ్డి

ధర్మవరం అర్బన్: రానున్న ఎన్నికల దృష్ట్యా జనవరి 5వ తేదీన ఓటర్ల జాబితాను విడుదల చేస్తామని ఆర్డీఓ రమేష్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో గురువారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ.. రాజకీయ నాయకులు చేసిన ఫిర్యాదులను పారదర్శకంగా విచారణ చేపట్టి న్యాయం చేస్తామని తెలిపారు. ఈనెల 9వ తేదీ వరకూ వచ్చిన క్లెయిమ్‌లపై విచారణ జరిపి అన్ని పూర్తి చేశామన్నారు. ఆన్‌లైన్‌లో వచ్చిన క్లెయిమ్‌లు విచారణ చేస్తామని తెలిపారు. ఎక్కడా ఎలాంటి తప్పిదాలు లేకుండా ఇప్పటికే బీఎల్‌ఓలను హెచ్చరించామని తెలిపారు. సూపర్‌వైజర్లు సంబంధిత అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలన్న ఆదేశాలు చేశామని చెప్పారు. అర్హత ఉన్నవారందరికి ఓటు హక్కు కల్పించేలా చర్యలు చేపట్టామని వివరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ యుగేశ్వరిదేవి, ఉప తహసీల్దార్ అంపయ్య, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై పూర్తయిన సామాజిక తనిఖీ


బిల్లులు మంజూరు చేయించాలని కోరుతున్న ప్రజాప్రతినిధులు, రైతులు

కనగానపల్లి: మండలంలో 2022 ఏప్రిల్ నుంచి 2023 మార్చి వరకు జరిగిన ఉపాధి పనులపై చేపట్టిన సామాజిక తనిఖీ పూర్తయ్యింది. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద జిల్లా డ్వామా అధికారులు ప్రజావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల వారిగా సామాజిక బృందం చేపట్టిన తనిఖీలపై అధికారుల వద్ద నివేదికలు చదివి వినిపించారు. 2022–23 ఆర్థిక సంవత్సరంలో జరిగిన రూ.7.42 కోట్ల పనులపై జరిగిన సామాజిక తనిఖీల్లో రూ.47,472 అవినీతి జరిగినట్లు అధికారులు తేల్చారు. పండ్ల తోటల పెంపకం పథకం కింద జరిగిన రూ.8 కోట్ల పనులపై కూడా సామాజిక తనిఖీ చేసినా రైతులకు ఇంకా బిల్లులు మంజూరు కాకపోవటంతో వాటిని నివేదికల్లో పొందుపర్చలేదని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో డ్వామా పీడీ విజేంద్రప్రసాద్, డీవీఓ రమణారెడ్డి, ఏపీడీ చలపతి, ఎంపీడీఓ అలివేలమ్మ, ఎస్‌ఆర్‌పీ నాగార్జున ఎంపీపీ భాగ్యమ్మ, ఏపీఓలు సుధాకర్, వెంకటేష్ నాయక్, పాల్గొన్నారు.

వైకుంఠ ఏకాదశికి సర్వం సిద్ధం


మాట్లాడుతున్న ఆలయ కమిటీ చైర్మన్ దాశెట్టి సుబ్రహ్మణ్యం

ధర్మవరం అర్బన్: వైకుంఠ ఏకాదశికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయ కమిటీ చైర్మన్ దాశెట్టి సుబ్రహ్మణ్యం తెలిపారు. గురువారం ఆలయంలో ఆలయ విలేకరులతో మాట్లాడారు. ఈనెల 23వ తేదీన వైకుంఠ ఏకాదశి పర్వదినం రోజున తెల్లవారు జామున 2 గంటల నుంచే స్వామి దర్శనం ఉంటుందని తెలిపారు. జనవరి 14వ తేదీన లక్ష్మీచెన్నకేశవ స్వామి, గోదాదేవి కల్యాణం నిర్వహించనున్నామని తెలిపారు. కార్యక్రమంలో లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయ కమిటీ వైస్ చైర్మన్ కుండా చౌడయ్య, డైరెక్టర్ జగ్గా భరిణి, మేనేజర్ రామశాస్త్రి, అర్చకులు కోనేరాచార్యులు, మకరందబాబు, భానుప్రకాష్ పాల్గొన్నారు.

ధర్మవరం అర్బన్: శ్రీనివాసనగర్ లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం నుంచి 24వ తేదీ వరకూ వైకుంఠ ఏకాదశి వేడుకలు నిర్వహించనున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 22న పూజలు, 23న వైకుంఠ ద్వార దర్శనం, సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత లక్ష్మీవేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం, 24న ప్రత్యేక పూజలు జరగుతాయన్నారు.

ట్యాబ్‌ల పంపిణీ


కేజీబీవీలో ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు

గాండ్లపెంట/బత్తలపల్లి/అమడగూరు/ముదిగుబ్బ/ధర్మవరం రూరల్/కనగానపల్లి: ధర్మవరం కదిరి, పుట్టపర్తి, రాప్తాడు నియోజకవర్గాల్లో గురువారం 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో బత్తలపల్లి ఎంపీపీ బగ్గిరి త్రివేణి, జెడ్పీటీసీ కోటి సుధ, అమడగూరు ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, కన్వీనర్ సూర్యనారాయరెడ్డి, ముగిగుబ్బ ఎంఈఓ రమణప్ప, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సీవీ నారాయణరెడ్డి, ఎంపీపీ కుంపటి భాగ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

జనం మెచ్చిన నేత జగనన్న


కదిరి వేమారెడ్డి కూడలిలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి


బత్తలపల్లి: గరిశలపల్లిలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి


పుట్టపర్తి సత్యమ్మ సర్కిల్‌లో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

● ఘనంగా సీఎం జగన్ జన్మదిన వేడుకలు

కదిరి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం కదిరి, పుట్టపర్తి, ధర్మవరం నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి తన క్యాంపు కార్యాలయంతో పాటు పట్టణంలోని వేమారెడ్డి కూడలిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. అలాగే వేమారెడ్డి సర్కిల్‌లో వైఎస్సార్‌సీపీ నాయకుడు మక్బూల్ అహ్మద్ కేక్ కట్ చేశారు. పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హరి ప్రసాద్ ఆధ్వర్యంలో మదరసాలోని పిల్లలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ లీగల్ సెల్ నాయకులు లోకేశ్వరరెడ్డి, ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ కమిటీ చైర్మెన్ గోపాలక్రిష్ణ, పార్టీ యువ నాయకుడు ప్రణీత్‌రెడ్డి పాల్గొన్నారు.

నల్లమాడ: మనసున్న మారాజు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి అన్నారు. స్థానిక వైఎస్సార్ కూడలిలో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో సీఎం జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల నలుమూలల నుంచి భారీ సంఖ్యలో తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలతో కలిసి వైఎస్సార్ కూడలికి భారీ ర్యాలీ చేపట్టారు. మహానేత డాక్టర్ వైఎస్ రాజ శేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలల వేసి నివాళులర్పించారు. అక్కడే ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో పుట్టపర్తిలో అత్యధిక మెజార్టీతో విజయం సాధించి జగనన్నకు కానుకగా ఇద్దామని పిలుపునిచ్చారు. ఇందుకోసం వైఎస్సార్ కార్యకర్తలు, నాయకులు ఐకమత్యంగా ముందుకు సాగాలని కోరారు. ఎంపీపీ డుంగావత్ సునీతాబాయి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పొరకల రమణ, మండల కన్వీనర్ కే.సూర్యనారాయణ, మాజీ కన్వీనర్ కుళ్లాయినాయక్, మహిళా విభాగం కన్వీనర్ చిన్నాదేవి పాల్గొన్నారు. అలాగే నల్లమాడకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు టీడీ క్రిష్ణసుమన్‌రెడ్డి చీరలు పంపిణీ చేశారు.

పుట్టపర్తి టౌన్: కొత్తచెరువు మండల కేంద్రంలో నాలుగు రోడ్ల కూడలిలో వైఎస్ జగన్ పుట్టిన రోజు వేడుకలు జరిగాయి. కార్యక్రమంలో జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు సోముశేఖర్‌రెడ్డి, వక్ఫ్ బోర్డు జిల్లా అధక్షుడు షాన్‌షేట్, ఎంపీపీ గాయిత్రి రెడ్డెప్ప రెడ్డి, సర్పంచ్ రాధా నాగరాజు, టౌన్ కన్వీనర్ భాస్కర్, మండల కన్వీనర్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీటీసీ రఫీ తదితరులు పాల్గొన్నారు. వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి సాయిలీల పుట్టపర్తి పట్టణంలో ఉన్న వృద్ధాశ్రమంలో పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు.

పుట్టపర్తి: బుక్కపట్నం తేరు కూడలిలో పార్టీ సీనియర్ నాయకుడు ద్దుకుంట వెంకట్రామిరెడ్డి, మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, సర్పంచ్ నాగలక్ష్మమ్మ, జిల్లా అగ్రీ అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు కేశప్ప, మండల సచివాలయాల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

గాండ్లపెంట: వైఎస్ జగన్ పుట్టిన రోజు సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులు, రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ తాతం జగన్మోహన్, కన్వీనర్ గజ్జలరవీంద్రారెడ్డి, జడ్పీ కో–ఆప్షన్ సభ్యుడు ఫయాజ్‌అలీ, మాజీ కన్వీనర్ పోరెడ్డిచంద్రశేఖరరెడ్డి పాల్గొన్నారు.

కదిరి అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా.బత్తల హరిప్రసాద్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు గురువారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కుమ్మరవాండ్లపల్లిలోని ఆయన నివాసం వద్ద వికలాంగులకు ట్రైసైకిళ్లు, చేతికర్రలు అందజేశారు. ఎంపీడీఓ కార్యాలయం ముందు ఉన్న దారుల్ ఉలూం సక్రియా మదరసా విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. మదరసాలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి డా.బత్తల వెంకటరమణ తెలిపారు. సీనియర్ నాయకుడు కేఎస్ బాహుద్దీన్, పార్టీ లీగల్ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ లింగాల లోకేశ్వరెడ్డి, ఎస్కేయూ పాలకమండలి సభ్యుడు కొమ్ము భాస్కర్, బత్తల రాంప్రసాద్, పురుషోత్తంరెడ్డి, దశరథ నాయుడు, ముబారక్ పాల్గొన్నారు.

తాడిమర్రి: డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి నివాసంలో కేక్‌కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు వైటీ చంద్రశేఖర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు జొల్లిరెడ్డి అశ్వర్థులతో కలసి స్థానిక పీహెచ్‌సీలో రోగులకు చీరలు, దుప్పట్లు, బ్రెడ్లు, యాపిల్ పండ్లు పంపిణీ చేశారు. అలాగే స్థానిక జెడ్పీహెచ్‌ఎస్‌లో వైఎస్సార్‌సీపీ మండల యూత్ నాయకులు మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కేక్‌కట్ చేసి, విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. రామాపురంలో సర్పంచ్ కుంటాల పుల్లయ్య ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీలో 150 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఆర్వేటి రామాంజినేయులు, నాయకులు మాధవరెడ్డి, పాల్గొన్నారు.

ముదిగుబ్బ: మండల కేంద్రంలోని బస్ సెల్టర్ వద్ద గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సీవి నారాయణరెడ్డి, మండల ఇన్‌చార్జ్ ఇందుకూరి నారాయణరెడ్డి, నాయకులు చంద్రాయుడు, కసిరెడ్డి కృష్ణారెడ్డి, సేవే నాయక్, లోకేశ్వర్‌రెడ్డి, జయమ్మ, లక్ష్మీదేవి, పరందామరెడ్డి, కిరణ్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

బత్తలపల్లి: బత్తలపల్లి నాలుగు రోడ్ల కూడలిలో జగన్ బర్త్ డే వేడుకలు జరిగాయి. కార్యక్రమంలో జెడ్పీటీసీ కోటి సుధ, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, మాజీ మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌పీకుంట: మండల కేంద్రంలో ఎంపీపీ ఈటె రాము, మండల కన్వీనర్, ఎంపీటీసీ సభ్యుడు కొత్తరంగారెడ్డి ఆధ్వర్యంలో, పి.కొత్తపల్లి గ్రామంలో వైస్ ఎంపీపీ కేశవరెడ్డి, ధనియానిచెరువులో సర్పంచ్ దిల్షాద్ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు మగ్బూల్‌బీ, వాటర్‌షెడ్ చైర్మన్ బయారెడ్డి, మాజీ మార్కెట్‌యార్డ్ చైర్మన్ రాఘవయ్య పాల్గొన్నారు.

అమడగూరు: అమడగూరు బస్టాండులోని వైఎస్సార్ విగ్రహం ఎదుట ఎమ్మెల్యే సోదరుడు దుద్దుకుంట శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి, స్వీట్లను పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు. అలాగే తుమ్మలలో సీఈసీ సభ్యుడు డాక్టర్ నాగేంద్రకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, కన్వీనర్ సూర్యనారాయణరెడ్డి, శివశంకర్‌రెడ్డి, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ శేషూరెడ్డి, రాష్ట్ర బలిజ సంఘం డైరెక్టర్ మధుసూదన్‌రాజు, జేసీఎస్ కన్వీనర్ జయప్ప, రాష్ట్ర మహిళా కార్యదర్శి భారతిరెడ్డి, టౌన్ కన్వీనర్ సుధాకర్‌రాజు పాల్గొన్నారు.

నల్లచెరువు: స్థానిక వైఎస్సార్ సర్కిల్‌లో మండల కన్వినర్ బట్టీ హైదర్‌వలి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కదిరి వైఎస్సార్‌సీపీ నాయకుడు మక్బూల్ అహ్మద్, వైస్ ఎంపీపీ నారాయణస్వామి, సర్పంచులు పంచరత్నమ్మ, యూసుఫ్, ఎంపీటీసీలు లక్ష్మీదేవి,భాస్కర్‌రెడ్డి, సుమియా,సొసైటీ అధ్యక్షుడు జయచంద్రారెడ్డి, టెంపుల్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఓడీచెరువు: మండల కేంద్రంలోని వైఎస్సార్ సర్కిల్‌లో జగన్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో దుద్దుకుంట శ్రీనివాసరెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస రెడ్డి, జెడ్పీటీసీ దామోదర్ రెడ్డి, ఎంపీపీ ఫర్వీన్ భాను, మండల కన్వీనర్ రాజు నాయుడు, రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి షామీర్ భాషా, అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ లక్ష్మిరెడ్డి, టౌన్ కన్వీనర్ క్రిష్ణారెడ్డి, రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి అశ్వర్థరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం అర్బన్: పట్టణంలోని ఆర్టీసీ డిపో ఆవరణంలో గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ ఆర్టీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉద్యోగులు కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నాగేంద్ర, జిల్లా నాయకులు ప్రసాద్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. అలాగే జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన వేడుకల్లో వైఎస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అమర్‌నాథ్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పురుషోత్తం రాయల్, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి అర్బన్: పుట్టపర్తి మండలం పెడపల్లిలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు తిరుపాల్‌నాయక్, ఎంపీపీ ఏవీ రమణారెడ్డి, యువజన నాయకుడు సతీష్‌రెడ్డి, పార్టీ కార్యదర్శి అశ్వర్థ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తలుపుల: మండల కేంద్రంలో సేవాదళ్ జోనల్ ఇన్‌చార్జి డీకే బాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో కన్వీనర్ ఫయాజ్ అహమ్మద్, ఎంపీపీ రఫినాయక్, సర్పంచ్‌లు శ్రీరామ్‌రెడ్డి, షేక్షావలి, చిన్నపరెడ్డి, రఘురాములు, రామయ్య, ఫణికుమార్ రెడ్డి పాల్గొన్నారు.

ధర్మవరం రూరల్: చిగిచెర్ల, నాగలూరు, పోతుకుంట, తదితర గ్రామాల్లో వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు జరిగాయి. కార్యక్రమంలో ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ ఓబిరెడ్డి, సర్పంచ్ బాబయ్య, వైస్ సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, రాజు పాల్గొన్నారు.

ధర్మవరం: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సోదరుడు కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి కేక్ కట్ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్‌లక్ష్మి, వైస్ చైర్మెన్లు వేముల జయరామిరెడ్డి, షంషాద్‌బేగం పాల్గొన్నారు.

తాడిమర్రి: స్థానిక శ్రీకాశిరెడ్డి నాయన ఆశ్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు మల్లప్పగారి మాధవరెడ్డి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు అశ్వర్థ, పార్టీ మండల కన్వీనర్ ఆర్వేటి రామాంజినేయులు, నాయకులు మదమంచి మల్లికార్జున నాయుడు, సర్పంచులు పుల్లయ్య, వెంకటనాయణరెడ్డి, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

కనగానపల్లి: ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి సోదరుడు, వైఎస్సార్‌సీపీ నాయకుడు తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో తగరకుంట నుంచి కనగానపల్లి వరకు వందలాది మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు బైకు ర్యాలీ చేశారు. స్థానిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు బ్రెడ్లు, పాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు మారుతీప్రసాద్, ఎంపీపీ భాగ్యమ్మ భర్త నాగముని, సొసైటీ అధ్యక్షుడు భాస్కర్, డైరెక్టర్ ప్రభాకర్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అమరనాథరెడ్డి, యూత్ కన్వీనర్ అశోక్ పాల్గొన్నారు.


ధర్మవరంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు


కదిరి మండలం కుమ్మరవాండ్లపల్లిలో..


గాండ్లపెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో..


తాడిమర్రి పీహెచ్‌సీలో బ్రెడ్లు పంపిణీ


ముదిగుబ్బలో కేక్ కట్ చేస్తున్న నాయకులు


ఎన్‌పీకుంటలో కేక్ కట్ చేస్తున్న దృశ్యం


అమడగూరులో కేక్ కట్ చేస్తున్న నాయకులు


నల్లమాడ ఎస్సీ కాలనీలో చీరలు పంపిణీ చేస్తున్న టీడీ క్రిష్ణసుమన్ రెడ్డి


ధర్మవరంలో వైఎస్సార్ ఆర్టీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో..


చెన్నేకొత్తపల్లిలో బైక్ ర్యాలీ..

ప్రజాసేవకే అంకితమయ్యా

● ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

బత్తలపల్లి: 'ప్రజా సేవచేయడానికే మీ అందరివాడిలా వచ్చాను.. మీ సేవకే అంకితమయ్యా. మీలో ఒకరిగా ఉంటా. ఎవరికి ఏ కష్టమొచ్చినా ధైర్యంగా నాతో చెప్పుకోండి.. వెంటనే పరిష్కారిస్తా' అని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గరిశలపల్లి పంచాయతీలో పర్యటించారు. గరిశలపల్లి, జలాలపురం, నెత్తివారంపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యేకు అపూర్వ స్వాగతం లభించింది. ఆయా గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురష్కరించుకుని ఏర్పాటు చేసిన కేక్‌లను కట్ చేశారు. అనంతరం ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తూ ముందుకుసాగారు. సంక్షేమ పథకాలను వివరిస్తూ రానున్న ఎన్నికల్లో తిరిగి ఆశీర్వదించాలని అభ్యర్థించారు. ఆయా గ్రామాల్లో ప్రజలు తమకు పింఛన్ అందడం లేదని.. విద్యుత్ సమస్యలు, సిమెంట్ రోడ్లు, మురుగు కాలువలు, ఆరోగ్య సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.

సంక్షేమంలో మన రాష్ట్రం ఆదర్శం..

సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే మనది ఆదర్శవంతమైన రాష్ట్రంగా నిలుస్తుందని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు. గరిశలపల్లి పంచాయతీలో పర్యటించిన ఆయన విలేకరులతో మాట్లాడారు. సీఎం జగనన్న పాలనలో సంక్షేమ ఫలాలు పేదలపాలిట వరాలుగా మారాయన్నారు. అంగన్‌వాడీ వర్కర్లు ప్రతిపక్షాల ట్రాప్‌లో పడవద్దని సూచించారు. జగనన్న అందరికీ న్యాయం చేస్తారన్నారు. చంద్రబాబు నాయుడు గతంలో అంగన్‌వాడీ వర్కర్లపై గుర్రాలతో తొక్కించి, లాఠీ చార్జ్‌లు చేశారని అలాంటి వ్యక్తిని ఎలా నమ్ముతున్నారని ప్రశ్నించారు. కార్యక్రమంలో ఎంపీపీ బగ్గిరి త్రివేణి, జెడ్పీటీసీ కోటి సుధ, వైస్ ఎంపీపీ గజ్జెల వెంగళరెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ రామకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, సచివాలయల మండల కన్వీనర్ రాంభూపాల్‌రెడ్డి, మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, సహకారం సంఘం అధ్యక్షులు చల్లా శ్రీరాములు, సర్పంచులు మాదిరెడ్డి పద్మావతి, చల్లా కరుణాకర్‌నాయుడు, సానే జయచంద్రారెడ్డి, కంచనగారి రాజశేఖర్‌రెడ్డి, గోపాల్, చెన్నారెడ్డి, నాగిరెడ్డి, ఆంజనేయులు, శ్రీనివాసరెడ్డి బ్రదర్స్, ఈశ్వరయ్య పాల్గొన్నారు.


గరిశలపల్లిలో వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

హనుమాన్ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన


శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే సిద్దారెడ్డి, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

తనకల్లు: మండల పరిధిలోని కొక్కంటిక్రాస్ సమీపంలో హనుమాన్ విగ్రహ ఏర్పాటుకు గురువారం ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి, ఉరవకొండ ఇన్‌చార్జ్ విశ్వేశ్వరరెడ్డి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా జగనన్న అభిమాని శ్రీనివాసులు రెడ్డి కొక్కంటి క్రాస్ వద్ద 135 అడుగుల ఎత్తైన హనుమాన్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి పూనుకోవడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, మహిళ కన్వీనర్ విజయలక్ష్మీ, నాయకులు గణేష్‌రెడ్డి, సంజీవురెడ్డి,రామ్‌దేశాయ్, చిదానందరెడ్డి, జంగమరెడ్డి, కొండా మల్లికార్జున, బాల్‌రెడ్డి, నిజాం, అశోక్‌రెడ్డి, సిద్దారెడ్డి, రెడ్డెప్పరెడ్డి, రహంతుల్లా, హిమధర్‌రెడ్డి, హేమశేఖర్‌రెడ్డి, పూలశీనా, రాజశేఖర్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి, గౌస్‌పీర్, అలీ, రమణారెడ్డి, శంకరరెడ్డి, రామకృష్ణ పాల్గొన్నారు.

జగన్‌ను మరోసారి గెలిపించుకుందాం


కదిరిలో కిట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి


ధర్మవరం 26వ వార్డులో పథకాల బోర్డును ప్రారంభిస్తున్న దృశ్యం

కదిరి టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. గురువారం మున్సిపాలిటీ షరాఫ్ నారాయణరావు స్ట్రీట్ వార్డు సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థల ద్వారా వివక్షతకు తావు లేకుండా కేవలం అర్హతే ప్రామాణికంగా సంక్షేమ కార్యక్రమాలు అందజేయడం జరుగుతోందన్నారు. జగనన్న మనకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రజల్లోకి వెళ్లాలన్నారు. అనంతరం కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు కేవీ ప్రణీత్‌రెడ్డి, కౌన్సిలర్లు లింగాల కృపాకర్‌రెడ్డి, షబ్బీర్, ఖాశీం, పట్టణ అధ్యక్షుడు జిలాన్ పాల్గొన్నారు.

ధర్మవరం: ప్రజల సమస్యలను తెలుసుకుని, పరిష్కరించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి తెలిపారు. పట్టణంలోని 26వ వార్డులో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నవరత్నాల్లోని పథకాలతో పేదల బతుకులు మార్చాలని జగన్ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. పార్టీలు, మతాలు, కులాలు చూడకుండా టీడీపీ నాయకుల ఇళ్లకు కూడా సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. అనంతరం వార్డులో చేసిన అభివృద్ధి పనుల బ్యానర్‌ను విడుదల చేశారు. వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేసి ఇంటింటా తిరుగుతూ ప్రజలకు జగన్ పాలనపై వివరించారు. కార్యక్రమంలో వార్డు సచివాలయాల కన్వీనర్ చందమూరి నారాయణరెడ్డి, పట్టణాధ్యక్షుడు బాలిరెడ్డి, కౌన్సిలర్లు గోరకాటి పురుషోత్తంరెడ్డి, వార్డు ఇన్‌చార్జ్‌లు రాయపాటి రామకృష్ణ, చాంద్‌బాషా, కత్తె పెద్దన్న, శ్రీనివాసులు, జింకా కంబగిరి, సుబహాన్ పాల్గొన్నారు.

జగన్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం

రామగిరి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అభివృద్ధి, సంక్షేమ పాలన అమలవుతోందని రాప్తాడు ఎంఎల్‌ఏ తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం కుంటిమద్ది, రామగిరి గ్రామాల్లో ఆయన పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా అన్ని వర్గాలకూ న్యాయం జరుగుతోందన్నారు. పేదలకోసం నిరంతరం శ్రమించే వైఎస్ కుటుంబం ప్రజల మదిలో ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. రాష్ట్రంలో వైఎస్‌ఆర్‌సీపీ అధికారంలోకి రావడంతోనే పార్టీలకు, కులాలకు, మతాలకతీతంగా అందరికీ ప్రభుత్వ పథకాలు అందుతున్నాయన్నారు. గతంలో టీడీపీ పాలనలో ఆపార్టీ కార్యకర్తలు, అనుచరులకే పథకాలు అందేవన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో అన్ని చెరువులకు నీరందించామని, ప్రస్తుతం కుంటిమద్ది నుంచి సుద్దకుంటపల్లి వరకు రూ.1.60 కోట్లతో బీటీ రోడ్డు పనులకు భూమిపూజ చేసినట్లు తెలిపారు. సుద్దకుంటపల్లి గ్రామానికి రోడ్డు పనులను ప్రారంభించి, కుంటిమద్ది జెడ్పీహెచ్‌ఎస్‌లో జగన్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఎంపీపీ మీనుగ నాగమ్మ, జెడ్పీటీసీ గోసే నాగార్జున, మండల కన్వీనర్ కర్రా హనుమంతరెడ్డి, సర్పంచులు మీనుగ నాగరాజు, నరేంద్ర, సిద్ధన్న, రాజేష్, చెన్నకేశవరెడ్డి, రామ్మూర్తి, ఓబిరెడ్డి, నాయకులు ఆదిరెడ్డి, నరసింహారెడ్డి, వెంకటరెడ్డి, జనార్ధన్, జయచంద్రారెడ్డి, ఎరుకుల ఆది, రామాంజనేయులు, రామకృష్ణారెడ్డి, అధికారులు, పాల్గొన్నారు.


కుంటిమద్ది- సుద్దకుంటపల్లి బీటీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

చెన్నకేశవుడి బ్రహ్మోత్సవాలు ప్రారంభం


అలంకరణలో చెన్న కేశవస్వామి

పుట్టపర్తి: కొత్తచెరువు మండలం చెన్నకేశవపురం చెన్నకేశవస్వామి ఆలయంలో గురువారం బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ ధర్మకర్తలు ఉషారాణి చన్నారెడ్డి స్వామికి పూజలు చేశారు. ఈనెల 23వ తేదీన ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకూ కల్యాణం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం అన్నదానం చేస్తామన్నారు.